10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 26—9—41 | సంచిక 39

# దశారా గలాటా

## పులివేషాల తిరస్కారణం

### నల్లజండాల ప్రదర్శనం - మితిలేని లాఠీచార్జీలు స్త్రీలు - పురుషులు - బిడ్డల అరెస్టులు - 144 ప్రయోగం.

యీ అశాంతికి కారణం అధికార్ల చర్యలే.

—మా ప్రత్యేకవిలేకరి.

ఈ సంవత్సరం నెల్లూరు హిందూపౌరులు దసరా మహోత్సవమును జరుపదలచి, షుమారు ఒకమాసమునకుముందే, తమ అభిప్రాయాన్ని జిల్లా అధికారులకు తమనాయకులద్వారా లిఖితమూలంగా తెలుపుకున్నారు. అందుమీదట జిల్లా కలెక్టరువారు హిందూ మహమ్మదీయ నాయకులను సమావేశపరచి, రాజీకుదుర్చుటకు ఒకవిధంగా ప్రయత్నించినారు. హిందువులు మసీదులమీదుగా ప్రార్థనసమయమును తప్పించి మేళతాళములతో కేవలం మతసంబంధమైన ఉత్సవములను మాత్రమే తీసికొనిపోవుటకును, పులివేషములను హిందూప్రదేశములలో మాత్రమే వేసికొనుటకును, సమ్మతించవలెనని, హిందూనాయకులను కోరిరి. ఆసందర్భమున మహమ్మదీయ నాయకులుకూడా అసలహా సమంజసముగను, న్యాయముగను ఉందని, ఆసమయములో చెప్పి, తర్వాత తమప్రజలు అంగీకరించలేదని కలెక్టరుగారికి తెలిపిరి. అందామీదట కలెక్టరుగారు ఈ సంవత్సరము మసీదులఎదురుగా ఉత్సవములను మానుకొనవలెననియును, పులివేషములను హిందూ ప్రదేశములలోమాత్రం వేసుకొనవలసినదనియు, హిందువులనుకోరిరి. లైసెన్సు ఇచ్చుటకు వాగ్దానము చేసిరి. లైసెన్సులకు పైవిధముగ దరఖాస్తులు పంపుకొన్నారిరి.

ఇట్లుండగ 21-9-41 సా॥ 6 ఘంటలమీదట హిందూమహా సభాధ్యక్షులగు శ్రీ పైడా సుబ్బరామయ్యగారిని కలెక్టరుగారు పిలిపించి, తాను, సూపరింటెండెంటుగారు ప్రదేశములను తనిఖీచేయుటకు వెళ్ళుచుంటిమని ఆయనకుకూడా వెంట రమ్మనికొనివెళ్ళిరి. ప్రతిబిధ ఏకోవిధముగ ఐట్యా బండ్లవల్ల నైతేనేమి, ఒకటి అర మహమ్మదీయ అంగళ్ళుండుట చేత నైతేనేమి, ప్రయాణముచేసే బస్సులలోని డ్రైవర్లు, కండక్టరులు అవలనుండుటచేత నైతేనేమి నెల్లూరు టౌనులోని ప్రతి సందుగొందులును మహమ్మదీయులకు సంబంధించియున్నవి. కాబట్టి నెల్లూరుటౌనులో ఏప్రదేశమునూ హిందూప్రదేశమని నిర్ణయింప వీలుకాదని చెప్పుచూ పులివేషములకు లైసెన్సుల నిచ్చుటకు నిరాకరించిరి.

ఈ ఉత్తరువు 21 తేది రాత్రి 12 ఘంటలకు శ్రీ సుబ్బరామయ్యగారికి జారీ చేయబడినది. ప్రజలందరికీ ఈవార్త ఆశాభంగమును, ఉద్రేకమును కలిగించినది. 22 ది సాయంత్రం ప్లేగ్‌హౌస్ పేటలో హిందువులందరును వేనవేలు శ్రీ సుబ్బరామయ్యగారి ఆధ్యక్షత న సమావేశమై గవర్నమెంటువారి చర్యలను ఖండించుచూ, తమ అసమ్మతి తెల్పుటకై ప్రతి హిందువుడును ఒకనల్ల చేతిగుడ్డ ధరించవలెననియు, 22 తేది హర్తాళను జరుగవలెననియు, హిందువుల వస్త్రపులనే కొనవలెననియును తీర్మానించిరి.

### లాఠీ చార్జీలు.

23 తేది ఉదయం ట్రంకురోడ్డులో హిందువులు నల్లచిహ్నములు ధరించుచూ "జైహిందూ" ఉద్యమమును ప్రారంభించిరి. పోలీసులరిజర్వు లారీలమీదను సైకిళ్ళమీదను లాఠీలు, తుపాకులు పట్టుకొని అనుక్షణము తిరుగసాగిరి. కొంతమంది పిల్లలవల్ల నల్లజండాలతో ట్రంకురోడ్డుమీద ఊరేగింపు బయలుదేరింది. పిల్లల చేతి జండాలను సర్కిల్ ఇన్‌స్పెక్టరు లాగివేసి పిల్లలను అరెస్టుచేసిరి. అంతట హిందూమహాసభ కార్యదర్శి శ్రీ దువ్వూరి రామమూర్తి ఇది సహింపజాలక తానొక జండాను తీసికొని ట్రంకురోడ్డులో నడచెను. ఈ ఉత్సవం వినాయకపిలిమాహాలువద్దకు పోవునరికి సర్కిల్ ఇన్‌స్పెక్టరు రిజర్వుతో వీరిని ఆపివేసి రామమూర్తి నిసరసయ్యను అరెస్టుచేసిరి. జనాన్ని లాఠీచార్జి చేసిరి.

ఈసంఘటనము ట్రంకురోడ్డుకు ప్రజలను అన్నివీధులనుండి ఆకర్షించింది. షుమారు 11 ఘంటలకు డి. యస్. పి. గారు ట్రంకురోడ్డుకు వచ్చిరి. వార్నింగ్ లేకనే, లాఠీచార్జి మూడు పర్యాయములు చేయించినాడు. అనేకులకు బలమైన దెబ్బలు తగిలినవి. పరుగెత్తలేక క్రిందబడినవారిని కూడా లాఠీలతో కొట్టిరి.

ప్రజలలో యీ లాఠీచార్జీలు మరింత ఉత్సాహమునకును పట్టుదలకును అవకాశమైంది. ఒంటిగంటప్పుడు కొందరుపిల్లలు నల్లజండాలతో ట్రంకురోడ్డులో బైలుదేరిరి. యీ పర్యాయమును కోమలవిలాస్ వద్దనే తీవ్రమైన లాఠీచార్జి జరిగింది. 8 ఏండ్ల పిల్లవాడి తలపగిలి ఆసుపత్రికి పోలీసువారే తీసుకొనిపోయిరి.

4 ఘంటలనుండి పోరాటము ఘోరమైనది. 6 ఘంటలవరకూ ఎడాతెరపి లేకుండా పోలీసులు లాఠీచార్జిలుజరుపుతూనే ఉండిరి. కొన్నివందలమందికి దెబ్బలు తగిలినవి. ఆత్మకోటఅగ్రహారములో మన్నెపల్లి శేషగిరిరావుఅను డాక్టరు ఇంట్లో తలదాచుకున్నవారిని ఇంటిలోనికి దూరి పోలీసులు కొట్టిరి. తిప్పరాజావారిసత్రములో మామూలుగా కూర్చుని ప్రతిక్షాళనం చేసేవారిని తరిమితరిమి కొట్టిరి. దగ్గరపెట్టినవారిని కూడా కొట్టిరి. రామారావు మున్సొరావుపాపులో దూరి 192 నెంబరు కానిస్టేబులు కొట్టినాడు. (ఇతను మహమ్మదీయుడట) డిప్యూటీ కలెక్టరు ప్యూరిసత్తారు, పోలీసువారిదగ్గరనుండి లాటీ పెరుక్కొని గాజులపల్లి ఆదిశేషశర్మను తీవ్రముగ కొట్టినాడని తెలియుచున్నది. 6 గంటలప్పుడు సూపరింటెండెంటు స్వయముగా నిలబడి ట్రాఫిక్ ఆపివేశాడు. జనము మూగినచోట్ల లాఠీప్రయోగం చేయించినాడు.

రాత్రి షుమారు 12 ఘంటలప్పుడు ప్లేగ్‌హౌసు పేటలో మహమ్మదీయులు హిందువుల ఇండ్లమీద రాళ్ళు వేసినట్లును హిందువులు విచారించుటకు బైటకిరాగా చుండి నాగభూషణమును పిల్లవానిని, రామచంద్రుడను మరొకనిని కత్తితో పొడిచినట్లు తెలియుచున్నది. దుకాణాలు కొట్టినట్లున్న ఆసు వస్తువుల మంచి దెబ్బలు తగిలినవి.

23 తేది ఉ॥ వైశ్యబాలురకు కఠినమైన లాఠీదెబ్బలు తగిలి, తలపగిలి ఆసుపత్రికి తీసుకొనబడెనని తెలిపిరిమి. ఆ సాయంత్రమే ఒక కానిస్టేబులుకు తీవ్రమైన రాతిదెబ్బ కంటికితగిలి ఆసుపత్రికి చేర్చబడెను.

### విడుదలలు

24 తేది:- దువ్వూరు రామమూర్తి గారిని చిన్న జిల్లాకోర్టులో జామీనుమీదవిడుదలచేసిరి.

24 తేది:- టౌనులో హర్తాలు జరుగుచున్నది. హిందూ-ముసల్మానులు అందరూ షాపులు మూసి వేసినారు. ఉ॥ 7 గంటలనరికి నల్లజండాలు ఊరంతా ప్రారంభమైనవి. బజారులో 11 ఘంటలప్పుడు రెండు లాఠీచార్జీలు జరిగినవి. షుమారు 30 మందినిఅరెస్టుచేసిరి. ఇందు ట్రంకురోడ్డులో ఉదయం 13 మందిని అరెస్టుచేసిరి. మధ్యాహ్నం 18 మందిని అరెస్టుచేసిరి. వారిలో 8 గురు స్త్రీలుగలరు.

సాయంత్రం 5 ఘంటలప్పుడు వినాయక పిలిమాహాలువద్దను, 6 గంటలకు తిప్పరాజావారి సత్రమువద్దను లాఠీచార్జీలు జరిగినవి.

అరెస్టుకాబడిన అందువారిని రాత్రి 10 గంటలకు విడుదల చేసిరి.

### సర్కిల్ దౌర్జన్యం

అరెస్టుకాబడి స్టేషనుకు గొనిపోబడిన బాలుగను సర్కిల్ ఇన్‌స్పెక్టరువారు దుర్భాషలాడుచూ, చెంపమీద దెబ్బలుకొట్టుచూ మెడ బట్టి గంటివేయుచుండిరని వార్తలు.

25 తేది ఉ॥ యథాప్రకారము నల్లజండాలు ఉత్సవములు జరిగినవి. అచటచట కొన్నిబండలు పడకొట్టబడినవి.

### గాడిదలు - నల్లజండాలు

10 గంటకు మూడు గాడిదలు నల్లజండాలు కట్టుకొని ట్రంకురోడ్డులో పరుగెత్తసాగెను. గాడిదెంటచంటి కానిస్టేబుల్సుభాక్తి చేయుట చిత్రమైన దృశ్యముగనుండినది. చిన్నబజారులో నాలుగు పండగాలాటలుకే వేసుకువేసుకొనిపరుగెత్తినది.

### తంతులు

ఈట్రంకురోడ్డు ఘోరములన్నీ సివిల్ లిబర్టీస్ యూనియన్‌వారు మదరాసు గవర్నరు గారికిని, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు గారికిని తంతివార్తలు పంపిరి.

(దీనికొరవ ఆఖరు పేజీలో)

# * బర్మాలో నౌకా నిర్మాణం *

బర్మాదేశం యుద్ధయత్నానికి చేసిన మహోపకారాల్లో నౌకానిర్మాణ స్కీముఒకటి. అది చాల పెద్దస్కీము. ఈస్కీమును అనుసరించి రంగూను గవర్నమెంటు డాక్యార్డులోను, డల్లా డాక్యార్డులోను, బొంబాయి, బర్మా ట్రేడింగు కార్పొరేషనులోను, నౌకా నిర్మాణం జరుగుచున్నది. యుద్ధం ప్రారంభింపక ముందు ఈయార్డుల్లో ఎక్కడా ఆధునిక నౌకలను నిర్మించడం ఏమాత్రమున్నూ లేదు. దేశతీరరక్షణ మ్యావశ్యకమయినట్లయితే ప్రపంచంలోని ఈ భాగంలో సహితం ఇటువంటి ఆధునాతనమైన నౌకలను నిర్మించడం అత్యావసరమని గుర్తించడమయింది. కాని ఇక్కడ పెద్ద పెద్ద నౌకలను నిర్మించడం సాధ్యపడదు. చిన్నా—మైను-స్వీపర్సు (మందు గుండు గనులనూడ్చేవి), లాంచీల వుపయోగం ఎక్కువగా ఉంది. జలాంతర్గాముల ఆట కట్టించడానికీ, మందుగుండుగనుల నూడ్చేదానికీ, పనికి వస్తవి. దేశరక్షణపట్ల అవసరపడితే యుద్ధనావలు క్రూయిజర్లు, నాశక నావలు ఇతరచోట్లనుండి ఇక్కడకు పంపించ బడతవి.

ఇటువంటి జాతీయపరిశ్రమలో బర్మా ముందు అడుగు వేయగలిగింది. దీనికికారణం లేకపోలేదు. టేకుకర్ర హామేషా సప్లయికావడానికి ఇక్కడ అవకాశాలున్నాయి. అంచేత టేకుకర్రతో ఇటువంటివి నిర్మించడానికి సాధ్యపడుతుంది. ఇక్కడ పడవల్లో పనిచేయడానికి ఉప్పు, పీ, కర్రవీ నావలు ఈ డాక్యార్డుల్లో నిర్మించబడుతూనే ఉన్నాయి. అంచేత ఏదో కొద్దిమార్పులతో ఈ డాక్యార్డులు వీటిని నిర్మించేదానికి తగినవిగా చేయబడతవి. వీటిని నిర్మించగలిగే నైపుణ్యంగలవారుకూడ తెప్పించబడవచ్చును. అటువంటికార్మికుల సప్లయి విషయంలో కష్టమేమీ లేదు.

ఈ నౌకానిర్మాణంవల్ల పనివారల సంఖ్య కూడ హెచ్చిపోయినది. యుద్ధం ఆరంభమయిన పిమ్మట నాటికి రెండువందలవంతున పనివారు ఎక్కువనియమించ బడినారు. ఇక్కడి డాక్యార్డుల్లో ఉద్యోగుల్లో కార్పెంటర్లుగా బర్మీయులు, చైనీయులు నియమించబడినారు. మెటలు వర్కర్లుగా భారతీయులు నియమించబడినారు. ఈపనులు బాటలు చేయడంలో బర్మీయులు, చైనీయులు ఎంతో తెలివితేటలను ప్రదర్శించుతున్నారని నూపరింటెండెంటు మెచ్చుకున్నాడు,

గవర్నమెంటు డాక్యార్డులో నయితే ఈ నిర్మాణం విశేషంగా విశాలపరచబడినది. ఈ డాక్యార్డు 1912 లో బర్మా ఇంజనీరింగు అండ్ ట్రేడింగు కంపెనీ లిమిటెడు వారివద్ద గవర్నమెంటువారిచే కొనబడినది. 1933 నుండిన్నీ అక్కడ బర్మాప్రభుత్వంవారి తరఫున పనులు, బాటలు కొనసాగింప బడుతున్నవి. యుద్ధం ఆరంభమయినప్పటి నుంచిన్నీ నౌకలకు సంబంధించిన యంత్రాల్ని తయారుచేయడం హెచ్చయింది. తుపాకులమర్చబడే దిమ్మలు, తుపాకులు పెడులు మున్నగునవి తయారుచేయడం ఎక్కువయింది. ఇంగ్లండులో తయారయిన చిన్న చిన్న నౌకలవంటివే ఇక్కడకూడ తయారు చేయబడుతున్నవి.

105 అడుగుల మోటారు మైను-స్వీపర్లు తయారయినవి. యూరోపు సముద్రాల్లో పనిచేసేవాటికి వేమీతీసిపోవు. ఫెయిర్ మైలు అంటేసల్ మెరిక్ లాంచీలు నిర్మించబడినవి. అవి జయప్రదంగా పనిచేయడం చూడబడినది. ధార్న్‌క్రాఫ్టు మోటారు లాంచీలు నిర్మించబడినవి. ఇవి చాల వేగంగా వెళ్లతాయి. బర్మాతీరానికి సమూరం లో ఇవి డ్యూటీలో ఉన్నాయి.

ప్రపంచంలోని ఈ భాగమందు బర్మాలో నౌకానిర్మాణం కేంద్రంగా ఉండడాన్ని ప్రపంచం తెలుసుకొంటుంది. అడ్మిరాలటీగారు మైన్ స్వీపర్లకు ఆర్డరిచ్చారు. మైన్ స్వీపర్ల కోసమున్నూ, అంటేసల్ మెరిక్ స్టీలు ట్రావర్ల (చేపల నావలు) కున్నూ సిలోను గవర్నమెంటువారు ఆర్డరులిచ్చారు. తెలివితేటలుగలిగి, హస్తలాఘవం గలవారికి మంచిఅవకాశం. వారందరికీ పనులు బాటలు దొరుకుతున్నవి. ఇట్లా మొత్తంమీద జాతీయ యుద్ధయత్నానికి బర్మా అతివిలువైన విరాళం ఇస్తుంది.

—ఆంధ్రవాణి.

# భారతదేశ సహజ సంపత్తి.

ఈ శీతోష్ణస్థితిగతులబట్టి జంతుజాలములు, వృక్షజాలములు మిక్కుటముగా నున్నవి. వ్యవసాయమునకు సంబంధించిన తేయాకు, దూది, జనుము, పొగాకు, గోధుమ, చెఱకు, నూనెగింజలు మొదలగునవి విశేషముగ పెరుగును. అటవికప్రదేశములలో లక్క, కర్పూరము, నూనెలు, చర్మవిశేషాదులు విశేషముగ లభించును. ఖనిజ సంపత్తిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మణిశిలము, అల్యూమినియము, మాంగనీసు, రంగువస్తువులు విశేషించి దొరకును. రాగి, సీసము, కొద్దిగ దొరుకును. రాజకీయ, సాంఘిక వ్యవహారములే ఇండియాను పారిశ్రామిక ప్రదేశముగమార్చ నిచ్చగించి యుండలేదు. అంతర్జాతీయ ఆర్థికపరిస్థితుల పై మనదేశ ఆర్థిక పరిస్థితి యాధారపడియుండుటచే మనదేశమున పరిశ్రమాభివృద్ధికి లోటుపాటులు గల్పించినవి. భారతదేశ వ్యాపారస్తునిడబ్బు వర్తీ వ్యాపారముపైపునకే ప్రవహించినదిగాని పరిశ్రమాభివృద్ధికి పాటుబడియుండలేదు. వాస్తవముగా పరిశ్రమాభివృద్ధియే జరిగియుండిన మాటు! తీర మతి యెన్నిముడిపదార్థములు కలదెత్తియుండునో? ప్రోత్సాహమున్నగిదా పరిశోధనలసల్పుట? ఎట్లు ఇంగ్లాండుదేశము బొగ్గు, ఇనుము నాధారముగజేసికొని పారిశ్రామిక ప్రదేశముగ మారెనో అట్లే మనదేశముకూడ గడిచిన రాజకీయ గందరగోళ కాలమున కాకపోయినను మగోకవ్వరైన పారిశ్రామిక ప్రదేశముగ మారియుండవలసియుండినది గాని దురదృష్టవశమున విదేశీయుల దానిని గ్రహింపగలిగిరి.

—సిల్లా వెంకటరామిరెడ్డి.

## ఉదయగిరి.

ఉదయగిరి స్థానిక, మాధ్యమిక పాఠశాల సారస్వతసంఘము ప్రారంభోత్సవ సందర్భమున తాత్కాలిక సమావేశమొకటి జరిగి హరిజనాభివృద్ధికొరకొక కార్యవర్గము ఏర్పాటు చేయబడినది. ఈసంఘముకొరకు ఇంతవరకు రు 71-10-6 చందాలు కాబడినది. జిల్లాబోర్డువారు యీవారి సంఘమునకు సహాయము చేయవలెనని కోరబడినది.

—ఓ. వి.


# న్యూ ఇండియా అష్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్.,

(హెడాఫీసు—బొంబాయి : మద్రాసు బ్రాంచి — 4/5 ఫస్టులైన్‌బీచ్)

ఇండియాలోకల్లా పెద్ద, బలీయమైన, భద్రతగల్గిన స్వదేశీ భీమాసంస్థ.

జీవితానికి

అగ్నిప్రమాదానికి

భీమా.



నావికా ప్రమాదానికి

అకస్మాత్తుగా వచ్చే

ఆపదలకు

భీమా.

## "ఏం, నాన్నా! నా సంగతేమిటి?"

అని ధైర్యంగా నిన్ను ప్రశ్నించే పిల్లవానియొక్క విద్యాపానికి యేమీ చలనంవుండకు నీ వేగవక చాలినంత భీమా చేయిస్తే.

'న్యూ ఇండియా' ప్రత్యేకభీమా పద్ధతులను గురించి మా యేజంటువడిగి తెలుసుకోండి.

ముఖ్యంగా:— 1. చిన్నపిల్లల డెఫర్డ్ ఎండోమెంటు భీమా. 2. ఎడ్యుకేషనల్ యాన్యుయిటి పాలసీనిగురించి తెలిసికోండి.

భీమా చేసే జనులకు ఒకమాట:— తమ యితర ఆస్తిపాస్తులు ఉన్నా, పోయినా, భీమాచేసిన మొత్తం భద్రంగా వుంటేగాని తమకు మనశ్శాంతి కలుగదు. తమరు భీమాచేశారంటే సమయానికి తమవృద్ధాప్యంలోగాని, లేక మరణానంతరం తమభార్యాబిడ్డలకుగాన చేరవే'

భద్రతను 'న్యూ ఇండియా' తన ప్రధమాశయంగా వుంచుకొని ఆర్థికంగా చెక్కుచెదరని చక్కని పద్ధతిని సృష్టిచేయుచున్నది.

## లెక్కలు.

| | | | |
|---|---|---|---|
| వాగ్దాన మూలధనం ... ... ... | రు. 3,56,05,275. | మొత్తం వలామతీలోనున్న ధనం ... | రు 3,81,18,312. |
| చెల్లింపబడిన మూలధనం ... ... | ,, 71,21,055. | మొత్తం పాలసీహక్కులవారలకు పరిష్కరించిన ధనం— | ,, 8,50,00,000. |

వై. బాలకృష్ణారెడ్డి,
ఆర్గనైజరు.
ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఏజన్సీలకు దరఖాస్తుల నాహ్వానిస్తున్నాం.

కె. కె. శ్రీనివాసన్,
బ్రాంచి మేనేజరు.

## కురిచేడు రైతుమహాసభ.

కురిచేడులో 'ఆగ 14 తేది జరిగిన జిల్లారైతుమహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుల ఉపన్యాసములోని భాగములు:—

సిరి, సంపదలు సమృద్ధిగా కల్గజేసే ని సంపాదించికూడా, లోకం క్షామకేంద్రకు యింకా గురి అవుతూన్నది. మాహాత్మ్యంతో మాత్మక యంత్రసృష్టి చేయగలిగి, ప్రకృతిని వశీకారం చేయగల్గి, చివరకు మానవుడు సోదరమానవుని నాశనంకేసి యంత్రసృష్టి చేసికొన్నాడు.

ఇట్లా ఏంగుకని జరిగిందో? విజ్ఞానం దుర్వినియోగం అయిపోయింది. స్వలాభంకోసం ఒక వ్యక్తి, ఒక సంఘం, ఒక వర్గం, ఒక దేశం—మరొక వ్యక్తిని, లేక వ్యక్తులను, ఇతరసంఘాలను, వర్గాలను, దేశాలను తమఆధీనంలో వుంచుకునేందుకు ఆ విజ్ఞానం కారణభూతమైంది. ఒక్క దేశంలో ప్రపంచంలోని ఆరవభాగములోని విజ్ఞానము మాత్రమే ప్రపంచసృష్టికి దోహదమిచ్చింది. కైతే రాజక్కడ— శ్రామికుడే అధికారి.—ప్రపంచ శ్రామికులందరికీ అది మాతృభూమి. ఆపుణ్యభూమి రష్యా నేడు అపాయస్థితిలోనున్నది. కాని సోవియట్ శ్రామికవీరులు శీఘ్రమువిజయమును సాధింతురు. నాజీ పైశాచికదండయాత్ర లరికట్టబడుచున్నవి.

సేవ, స్వార్థరాహిత్యం లోకంలో ఆచరణయోగ్యమైన ఆదర్శాలు అంటాగలిగితే తప్ప, వేరుమార్గంలేదు. పెత్తందార్లు, అధికార్లు సులభంగా పెత్తనాన్ని, అధికారాన్ని వదలరు. ఆ పెత్తనం, అధికారం ప్రజాక్షేమాభిలాషుల హస్తగతమైతే తప్ప నిజమైన మానవసేవ దుర్లభం.

కంచెలు, ‐నీళ్లు మొదలగువాటిల్లో జమీందారు పాలన రానురాను హేయభూయిష్టమగుచున్నది. యీ బాధలన్నీ మితిమీరి రైతు, కూలీలనుక్కృంగ తీయుచున్నవి.

క్షామమూచనలు కనుపిస్తున్నవి. సకాల వర్షాలులేవు. చేసుకొనుటకు కూలీలకు పనులులేవు— ప్రభుత్వ ఆదరణ సున్న. యిటువంటి పరిస్థితులలో మనరైతు, కూలీల కర్తవ్యమేమిటో చక్కగా చర్చించి, వారిహక్కులను స్థిరీకరించు తీర్మానములు చేయవలెను......

---

## కాంగ్రెసు : స్థానిక సంస్థలు

బాబు రాజేంద్రప్రసాద్ గారు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారికి వ్రాసినలేఖ:—

మీరు తే 10 ది వ్రాసిన ఉత్తరము చేరినది. స్థానికాసంఘముల నుండి కాంగ్రెసు సభ్యులను రాజీనామా చేయు విషయము కొన్ని మాసములుగా A. I. C. C వారు యోచించుచున్నారు. ఒక రాష్ట్రములోని పరిస్థితులు మరొక రాష్ట్రములో లేవు. గనుక A. I. C. C. వారు అన్ని రాష్ట్రములకు ఒకే విధానములు సూచించుటకు సాధ్యముకుటలేదు. ఏఏ ప్రదేశములలోని పరిస్థితు లెట్లున్నవో, తెలియనందున ఒక తీర్మానమునకు నమ్మటకు సరియగు విషయములు మాకు చేరుటలేను. అందుచేత ఆ హంశమును ఆయా రాష్ట్రముల వారి తీర్మానములకు వదలివేసి, అటులే వు.-చినాము.-

మీవారు P. C. C. వంటి కొన్ని రాష్ట్ర సంఘములు వారివారి రాష్ట్ర పరిస్థితులను పరిశీలించి, కాంగ్రెసుసభ్యులు ఉద్యోగాచేయవలెనని యున్నారు. ఇతర లింకను మాదమూద్రవహించియున్నారు. ఏ ప్రత్యేక సంస్థనుండిగాని సభ్యులు ఉద్యోగాచేయవలెనని యుండటనుండి హామీములు జారీ చేయుట సాధ్యమైనపని కాదు. ఆ విషయములో రాష్ట్రీయసంఘములు తీర్మానించు కొనవలెను. మీఉత్తరమును ఆంధ్ర P. C. C వారికి పంపితిని.

---


## రాధాగోపాల్ కంపెని.

పేరుబడసిన బంగారు, వెండి

నగల వ్యాపారులు

305 & 306 చిన్నబజారు :: :: నెల్లూరు



## ఉబ్బసానికి

### ఋషి ప్రసాదము

యీదివ్యౌషధము ఘోరారణ్యమందలి మహర్షిసేవాశుశ్రూష ఫలితంగా ప్రసాదింపబడిన గోసాయిచిట్కా. యీవనమూలికగుణం ఆశ్చర్యమును కలిగిస్తుంది. యీమందు సేవించిన దీర్ఘకాలపు ఉబ్బసము, దగ్గు, శ్వాసకాసలకు శాశ్వతముగా గుణమిస్తుంది. మందుసేవించినపూట నుంచి జబ్బు తిర్గిరాదు. పూర్తి నమ్మకతికి 15 రోజులు సేవించినచాలు అథవా మందువల్ల గుణంలేదని నిరూపిస్తే రు 100—0—0 లు అపరాధంతోటి మందుకరీదు వాపసుయిస్తాం.

15 రోజులకు వచ్చే మందు క్రయం రు 2—0—0.

ఆత్మానందాశ్రమం,

ఋచ్చిరెడ్డిపాళెం - (వయా) : నెల్లూరు.



సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన

దివ్యామృతము

## అమృతాంజనము







## తామర మందు

సకల విధములైన చర్మ వ్యాధులను

రెండేపూతలతో

నిర్మూలము చేయును



మునిపుంగవుని మహామహిమ.

## రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

'గోల్డన్‌పిల్సు' అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సంగిల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, వీరము, నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటి బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవనపటుత్వమునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్త్రీపురుషులలో ముసల్ల పైనను, చెట్లపైనను వాడి చూచిరి. వాడిన ఆకులుగూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అనయావశౌష్ఠవము నూటికి నూరుపెట్లధికమగును. వెంటనే 'గోల్డన్‌పిల్సు' సేవింపమొదలిడుడు. మందు సేవించుటకుముందు మీతూనిక చూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషభేదము లేకుండ సేవించుటకు యింతకంటె వేరొక్కటిలేవు.

20 దినాలు సీసా 5—0—0

15 దినాలు ,, 3—0—0

డా॥ ఏ. సాంబమూర్తి, చికాకోలు








కాకర్ల కామాక్షయ్యగారి

## పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్టు రూ. 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,

183 కాకర్లవారివీధి, నెల్లూరు.



నమ్మకమయిన నగలవర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరు యిస్తే వెంటనే చేసి యివ్వబడును.



## డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి

శాస్త్రి బెజవాడ (లేక) రాజమంద్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ

సమస్త సెగ వగైరాయివ్యాధులకు 60 మా. 4—0—0

స్త్రీసుధ

స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3—0—0

ఆనందసుధ

బలహీనత, సమస్త వ్యాధులకు 8 ఔ॥ 2—8—0

ప్రదరామృతము

స్త్రీల శ్వేతరక్తప్రదరములకు 60 మా॥ 4—0—0

ప్రమేహ సుధ

సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4—0—0

రత్నసుధ

చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మా॥ 4—0—0

దివ్యసుధ

గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ 4—0—0

సర్వసుధ

మస్తిష్కమైథునము, నరములబలహీనతకు ,, 10—0—0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములను, అత్యుపయోగకరములగు వైద్యగ్రంధములను కోరకగలవు. కేట్లాగు ఉచితం.

# నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ ఎన్నికలు

ఈక్రింద చేర్కొనబడినవారు జిల్లా రైతు సంఘ సాధారణసభ్యులుగా పోటీలేకుండా ఎన్ను కోనబడిరి. (బ్రాకెట్ లోనున్నది నియోజక వర్గములుగా తెలుసుకోవలెను)

1. చేవి చిన్నసుబ్బయ్య, (గూడూరు వగైరా) 2 కొండా రామకృష్ణయ్య, (చెన్నూరు వగైరా) 3. వి. వి. సుబ్బారావు, (అనంతసాగరము) 4. కోరాకు రుక్మిణమ్మ, 5. కోరాకు సుబ్బయ్య, 6. తోట లక్ష్మయ్య, 7. పాకపాటి అనంతయ్య, 8. పట్నం పెరుమాళ్లు, (వెంకటగిరి) 9. పూసపాటి నరసింహం, (తిమ్మయపాళెం) 10. ఎ. సుందరరాజన్, (పలుగోడు) 11. వాకాటి పుట్టారెడ్డి, 12. మల్లిపట్టు శిరాస్వామి, (సుమవాటిపాళెం) 13. అర్వభూమి బలరామిరెడ్డి, (విన్నమాల) 14. రావు వెంకటసుబ్బయ్య, (నాయుడుపేట) 15. గిరి వెంకయ్య, 16. కోవూరు కాశీపు దేవర, (పుదూరు) 17. నెల్లూరు వెంకట్రామానాయుడు, (పున్నేపల్లి) 18. చెరువు శ్రీనివాసులు, (తేరిపేట) 19. మరుపూరు పిచ్చిరెడ్డి, (కోటపోలూరు) 20. డి. వి. రాఘవరెడ్డి, (నెల్లూరు) 21. ఉదయగిరి వెంకటశేషయ్య, (పురిణి) 22. వీరవసేని నారయ్య, (ముండ్లమూరు) 23. రావిపాటి మహానంది చౌదరి, (దర్శి) 24. మనుంముసలారెడ్డి, (గంగవరం) 25. గువ్వల గంగిరెడ్డి, (తోటవెంగనపాళెం) 26. వసుభాధరణ అప్పవాచార్యులు, (బొడ్డికురపాడు) 27. వాగిచర్ల రామిరెడ్డి, (దంగలూరు) 28. బి. పెంచెలు నరసారెడ్డి, (ఆత్మకూరు) 29. యం. శంకరయ్య, (కావలి) 30. నూకలపాటి శంకరయ్య, (నారాయపాళెం) 31. ఆర్. రామసింగ్, (బక్కీపాడు)

ఈనెల 30 వతేది సాయంత్రం 5 గంటలకు జమీన్ రైతు ఆఫీసులో వర్కింగుకమిటీ యెన్నికలు జరుగును. సభ్యులెల్లరును తప్పక విచ్చేయ కోరుచున్నాము.

బి. కోదండరామిరెడ్డి
(ప్రెసిడెంటు)

ఎ. సుందరరాజన్
(కార్యదర్శి)

---

## కోటిరూపాయలతో

### హైదరాబాదులో క్రొత్తపరిశ్రమల స్థాపించుట.

సికిందరాబాదులోని ఒకవర్తకుడు అధికారులు నిర్ణయించిన పరిశ్రమలను ఆరంభించుటకు ఒక స్కీము తయారుచేసెను. దానిని నైజాం గారంగీకరించిరి. ఈస్కీము ప్రకారం ఒక పెద్ద కంపెనీ స్థాపింపబడును. ప్రస్తుతం సల్ఫ్యూరిక్ ఆసిడ్, గాజుసామానులు, స్టార్చి, గ్లూకోజ్, ఫ్యాక్టరీలు స్థాపించబడును. ప్రభుత్వంవారు సగంపెట్టుబడి పెట్టెదరు. సంవత్సరానికి 15లక్షలు మించకుండా మొత్తం 50 లక్షలు మించని సహాయం నైజాం గవర్నమెంటు చేయును. అనగా కంపెనీల మూలధనం ఒకకోటి మించదు. యుద్ధం ముగిసిన తర్వాత 10 సంవత్సరములవరకూ యీ కంపెనీని నైజాంప్రభుత్వం ప్రోత్సహించుచుండును.

---

## గాంధి జయంతి.

### గూడూరులో.

26 తేది హరిజన దినము. పతాకోత్సవము: శ్రీమతి మధ్రమ్మగారు. అధ్యక్షులు: గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు. ప్రారంభకులు: కమతం షణ్ముగంగారు.

27 తేది ఖద్దరు దినము. అధ్యక్షులు: గొల్లపూడి సీతారామశాస్త్రిగారు. ప్రారంభకులు: వెన్నెలకంటి రాఘవయ్యగారు.

28 తేది హిందీ వాసరము. అధ్యక్షులు: కేశవదేవజ్ఞానిగారు. ప్రారంభకులు: భట్టారం వెంకటసుబ్బయ్యగారు.

29 తేది స్వదేశీఉద్యమ దినము. అధ్యక్షులు: అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు. ప్రారంభకులు: తిక్కవరపు రామిరెడ్డిగారు.

30 తేది మతసఖ్య దినము: అధ్యక్షులు వ్యాపతి నారాయణమూర్తిగారు. ప్రారంభకులు: బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు.

1-10-41 తేది మద్యపాననిర్మూలన దినము. అధ్యక్షులు: ఆర్. వెంకటస్వామి నాయుడుగారు. ప్రారంభకులు; వంగల్లు కోదండరామిరెడ్డిగారు.

2 తేది అహింసా దినము. అధ్యక్షులు: వి రాఘవలముగారు. (ప్రిన్సిపల్ ఎడిటరు, మద్రాసు) ప్రారంభకులు: కనుపర్తి నారాయణరావుగారు.

★

### వెంకటగిరిలో.

23 తేది మొదలు, 28 తేది సాయంత్రము వరకూ గాంధీ జయంత్యుత్సవ సందర్భమున ప్రభాతభేరీలు, విద్యార్థుల పూరేగింపులు, మహాసభలు, ఉపన్యాసములు, వ్యాసరచనలు, అనేకాంశములమీద చర్చలు, చిత్రలేఖనములు, చిత్రవిచిత్రవస్త్రధారణలు జరుగును.

---

## బజారు ధరలు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు (పాతవి | | 95-0-0 |
| ,, (క్రొత్తవి) | | 87-0-0 |
| ఈశ్వర | | 75-0-0 |
| కేసరి | | 78-0-0 |

### బియ్యము.

| | | |
|---|---|---|
| మొలగొలుకులు (మొదటిరకం) | రూ. 1-కి | $5\frac{1}{4}$ శే |
| ,, (రెండవరకం) | | $5\frac{1}{2}$ |
| క్రొత్తవి మొదటిరకం | | 6 |
| రెండవరకం | | $6\frac{1}{4}$ |
| కేసరి | | $7\frac{1}{2}$ |
| ఈశ్వర | | $7\frac{1}{3}$ |
| గుండు నూకలు | | $7\frac{1}{4}$ |
| సన్ననూకలు | | $8\frac{1}{4}$ |
| జొన్నలు | | $7\frac{1}{3}$ |
| కంబు | | $10\frac{1}{2}$ |
| రాగులు | | $1^{2}$ |
| ఉప్పు | | $1^{8}$ |
| పెసలు | | 8 |
| మినుములు | | 7 |
| కందిపప్పు (మేలు) | | $5\frac{3}{4}$ |
| ,, (రెండవరకం) | | 7 |
| చక్కెర | వీశె 1-కి | 0-6-8 |
| బెల్లం | | 0-3-0 |
| మిరపకాయలు (మేలు) | | 0-9-0 |
| ,, (రెండవరకం) | | 0-7-0 |
| నువ్వులనూనె | | 0-9-6 |
| వేరుశెనగనూనె | | 0-8-0 |
| చింతపండు (మేలు) | | 0-3-6 |
| ,, (రెండవరకం) | | 0-3-0 |

---


# దేశాభిమానులకు

★ పందలపాక చేనేత బట్టలు.

మామిల్లులో తయారగు మెర్సరు త్రినూలు క్రొత్తరకం గళ్ల షర్టింగులు, అందమైన అంచులపంచెలు కండువాలు సాదాతానులు ఇంకా మీరు కోరినవన్నీ వున్నవి. కాని స్వదేశీ పరిశ్రమను ముందుకు తీసుకరాండి. వివరములకు:


## ది ఇండియన్ హేండ్-లూమ్ టెక్స్టైల్సుకంపెనీ, పందలపాక- రామచంద్రపురం తాలూకా, తూర్పుగోదావరి జిల్లా.

నెల్లూరు జిల్లాకు మాయేజంట్లు:
శ్రీ బొండా రామకృష్ణయ్య అండ్ కావలి నరసిములుగార్లు
హోల్ సేల్ బట్టల వర్తకులు
స్టోన్‌హౌస్‌పేట :: నెల్లూరు.

చిత్తూరు, నార్తుఆర్కాడు జిల్లాలకు ఏజంట్లు
శ్రీ నంద్యాలం కుప్పుస్వామిశెట్టి అండ్ సన్సు వారు
హోల్ సేల్ బట్టలవర్తకులు, చిత్తూరు.

ఆంధ్ర సిమెంటు కంపెనీవారి
దుర్గాబ్రాండ్ సిమెంటు నె
వాడుడు-
కట్టడములకు కావలసిన బిగువు, శిలల
మొదలగు విషయములలో శిలల
అన్ని సిమెంట్లు సౌందర్యములలో
తులతూగుచున్నది.
పరిశ్రమలలో వెనకబడి యున్న అం
ధ్రుల కలిసిన మీరే ప్రోత్సా
హించకుంటే మరెవ్వరు
ప్రోత్సహిస్తారు?
కావున ఈసిమెంటే కొనండి!
స్టాకిస్టులు:—
కరిమడుగు రోశయ్య,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

5 Valve Superhet



LISSEN
DOVER
**Price Rs. 225/-**
*Consult:*
***Radio Mart***
Radio & Electrical Engineers
Trunk Road :: Nellore



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

